# BBC LEARNING ENGLISH
## How do I…?
## How do I talk about future arrangements?

*This is not a word-for-word transcript.*

**సౌమ్య**
హాయ్! 'How do I…' కార్యక్రమానికి స్వాగతం. నేను సౌమ్య. ఇదిగో నాతో పాటూ Phil కూడా ఉన్నారు.

**Phil**
Hello, everybody. Welcome!

**సౌమ్య**
ఇవాల్టి ఎపిసోడ్‌లో Future arrangements అంటే సమీప భవిష్యత్తు - రేపు, ఎల్లుండి లేదా రాబోయే వారంలో చేసుకునే ప్లానుల గురించి ఇంగ్లీష్‌లో ఎలా చెప్పాలో తెలుసుకుందాం. ఇక్కడ నలుగురు వ్యక్తులు రేపటి ఏర్పట్ల గురించి మాట్లాడుకుంటున్నారు. విందాం. పూర్తిగా అర్థం కాకపోయినా కంగారుపడకండి. నేను మీకు సహాయం చేస్తాను. వీరిలో ఎవరు రేపటిరోజుని ప్రశాంతంగా గడపబోతున్నారు? జాగ్రత్తగా వినండి.

*What are you doing tomorrow?*

*I'm having lunch with my mother.*

*I'm going to work as usual.*

*I'm not doing anything. It's my day off.*

**సౌమ్య**
విన్నారా? అవును, చివరి వ్యక్తి రేపు ఏ పనీ లేకుండా ప్రశాంతంగా గడపబోతున్నారు. So, Phil, shall we look at the language we can use to talk about future arrangements?

**Phil**
Yes, let's have a look!


© British Broadcasting Corporation 2018

**సౌమ్య**

ఇందాక సంభాషణలోని అన్ని వాక్యల్లోనూ సమీప భవిష్యత్తులో ఏర్పాట్ల గురించి చెప్పారు. ఆ వాక్యాల నిర్మాణంలో ఏ కాలం ఉపయోగించారు? ప్రశ్న ఒకసారి మళ్లీ విందాం.

*What are you doing tomorrow?*

**సౌమ్య**

It's the present continuous – వర్తమానకాలం – 'what are you doing'. ఈ కాలాన్ని సమీప భవిష్యత్తులోని ప్లానులను సూచించడానికి ఉపయోగించొచ్చు.

**Phil**
OK, let's quickly practise the pronunciation together! Notice that when we say "What are you doing tomorrow" we pronounce 'are' as 'uh' 'What are you doing tomorrow?" Repeat after me:

'What are you doing tomorrow'?

'What are you doing tomorrow'?

**సౌమ్య**

Great! మొదటి వ్యక్తి ఏం జవాబు చెప్పారో మళ్లీ విందాం.

*I'm having lunch with my mother.*

**సౌమ్య**

ఇక్కడ 'am' అనే 'to be' form ను వాడుతున్నాం. ప్రధాన క్రియకు 'ing' జోడించాలి – 'having'.

**Phil**
OK, Let's practise the pronunciation again. Notice how we say 'I am' as 'I'm'. Repeat after me:

*'I'm having lunch with my mother.'*

*'I'm having lunch with my mother.'*


© British Broadcasting Corporation 2018

**సౌమ్య**

తరువాతి వ్యక్తి ఏమన్నారో చూద్దాం.

*I'm going to work as usual.*

**సౌమ్య**

Ok, ఈ వ్యక్తి కూడా 'I'm' వాడారు. ప్రధాన క్రియ 'going'. ఇక్కడ 'as usual' అంటే ఎప్పుడూ చేసే పని లేదా రోజు చేసే పని అని సూచించడానికి వాడారు.

**Phil**

And let's practise the pronunciation together. Notice how 'to' in 'going to work' sounds like 'tuh' Repeat after me:

*'I'm going to work as usual.'*

*'I'm going to work as usual.'*

**సౌమ్య**

And, we have one more. చివరి వ్యక్తి ఏం ఏర్పాట్లు చేసుకున్నారు?

*I'm not doing anything. It's my day off.*

**సౌమ్య**

ఆమె 'not doing anything' ఏమీ చెయ్యట్లేదు. అన్నారు. నెగటివ్ వాక్యం రాసేటప్పుడు 'to be' form తరువాత 'not' వాడాలి. గుర్తు పెట్టుకోండి. ఆమె ఒక మంచి expression వాడారు – 'it's my day off' అంటే ఈరోజు నాకు సెలవు అని అర్థం.

**Phil**

When you can say 'I'm not doing anything' remember that it's important to stress the 'not'. Repeat after me:

'I'm not doing anything'.

'I'm not doing anything'


© British Broadcasting Corporation 2018

**సౌమ్య**

Thanks, Phil. సమీప భవిష్యత్తులో ఏర్పాట్లను ఇంగ్లిష్‌లో చెప్పడం ఎలాగో మీరు నేర్చుకున్నారు కదా. ఇప్పుడు కొంత సాధన చేద్దాం. రేపు మీరు సినిమా హాల్ లో film చూడ్డానికి వెళ్తున్నారు అనుకోండి. దీన్ని ఇంగ్లిష్‌లో ఎలా చెప్తారు? 'See' అనే క్రియను వాడండి. తరువాత Phil కూడా చెప్తారు. విని, తన వాక్యంతో మీ వాక్యాన్ని సరిపోల్చికోండి.

**Phil**
'I'm seeing a film at the cinema'

**సౌమ్య**

Did you say the same? 'I'm going to see a new film' అని కూడా చెప్పొచ్చు. ఇప్పుడు, మీరు ఎవరినైనా ఈరోజు సాయంత్రం ఏం చేస్తున్నారు? అని అడగాలి. ఎలా అడుగుతారు? 'Do' అనే క్రియను వాడండి.

**Phil**
Are you doing anything this evening?

**సౌమ్య**

Did you say the same?

**Phil**
Well done! Now you know how to talk about future arrangements!

**సౌమ్య**

Great! Are you practicing English this week? Bye!

**Phil**
Bye!


© British Broadcasting Corporation 2018